ఫ్రాంక్‌ఫర్ట్-హైదరాబాద్ విమానంలో సమస్య

తిరిగి వెనక్కి మళ్లిన విమానం

హైదరాబాద్: జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి హైదరాబాద్ వస్తున్న లుఫ్తాన్సా విమానంలో సమస్య తలెత్తింది. దీంతో ఆ విమానం తిరిగి వెనక్కి మళ్లింది. అయితే సమస్య ఏమిటన్నది వెంటనే తెలియరాలేదు. ఎల్ హెచ్752 (బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్) విమానం ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఆదివారం మధ్యాహ్నం 2.15 గంటలకు బయలుదేరింది. అయితే టేకాఫ్ అయిన కాసేపటి తర్వాత విమానం మళ్లీ వెనక్కి మళ్లినట్టు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)కి సమాచారం అందింది. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 6 గంటలకు ఈ విమానం హైదరాబాద్ చేరుకోవాల్సి ఉన్నది.

యూపీలో తొలి రాకెట్ ప్రయోగం సక్సెస్

మోడల్ రాకెట్‌ను ప్రయోగించిన ఏఎస్ఐ

లక్నో, జూన్ 15: ఉత్తరప్రదేశ్‌లోని కుషీనగర్ జిల్లాలో చేపట్టిన తొలి మోడల్ రాకెట్ లాంచింగ్ ప్రయోగం సక్సెస్ అయ్యింది. శనివారం ఏఎస్ఐ (ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా) చేపట్టిన ఈ ప్రయోగంలో మోడల్ రాకెట్ భూమి నుంచి 1.12 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లింది. ఈ ప్రయోగంపై ఇస్రో సైంటిస్ట్ అభిషేక్ సింగ్ మాట్లాడుతూ, 'శనివారం సాయంత్రం 5.14 గంటలకు ప్రయోగించిన రాకెట్‌లో ఓ చిన్నపాటి శాటిలైట్ కూడా ఉంది. ప్రయోగంలో రాకెట్ నుంచి బయటకు వచ్చిన శాటిలైట్, పారాచూట్ సాయంతో రాకెట్ ప్రయోగ కేంద్రానికి 400 మీటర్ల దూరంలో దిగింది. అలాగే 15 కిలోల రాకెట్ కూడా సురక్షితంగా భూమీ మీదకు చేరుకుంది' అని అన్నారు.

'మిలిటరీ పరేడ్‌కు మునీర్‌ను ఆహ్వానించలేదు'

వాషింగ్టన్, జూన్ 15: అమెరికా సాయుధ దళాల 250వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని వాషింగ్టన్‌లో జరుగుతున్న సైనిక కవాతుకు పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను అతిథిగా ఆహ్వానించినట్టు వస్తున్న వార్తలను అమెరికా వైట్‌హౌస్ ఆదివారం ఖండించింది.

స్మార్ట్‌సిటీ పేరుతో రూ.2,700 కోట్లు టోకరా

70 వేల మందికి ఇద్దరు అన్నదమ్ముల కుచ్చుటోపీ

జైపూర్: రాజస్థాన్‌లోని ఇద్దరు అన్నదమ్ములు సుభాశ్ బిజరాని, రణవీర్ బిజరానీ దాదాపు 70,000 మందిని మోసం చేసి, రూ.2,676 కోట్ల మేరకు కొట్టేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సికర్ జిల్లాకు చెందిన వీరిద్దరూ నెక్సా ఎవర్‌గ్రీన్ అనే కంపెనీని ఏర్పాటు చేశారు. పెట్టుబడులపై అత్యధిక లాభాలను చెల్లిస్తామని, గుజరాత్‌లోని 'ధొలేరా స్మార్ట్ సిటీ'లో ఫ్లాట్స్, స్థలాలు ఇస్తామని ఆశపెట్టి మదుపరులను నిండా ముంచేశారు. మదుపరులకు ఈ సిటీలోని ఆకర్షణీయమైన ప్రాజెక్టుల బొమ్మలను చూపించారు. రకరకాల టార్గెట్లను పెట్టి, ఒక్కొక్క స్థాయి టార్గెట్‌ను సాధిస్తే ఒక్కొక్క విధంగా లాభం పొందవచ్చునని ఆశపెట్టారు. లాప్‌టాప్‌లు, బైక్‌లు, కార్లు వంటివాటిని బహుమతిగా ఇస్తామని ఎర వేశారు. ఒక పెట్టుబడిదారు మరికొందరి చేత పెట్టుబడి పెట్టిస్తే, ఇంకా ఎక్కువ బహుమతులు, కమిషన్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

సైనికాధికారులను కూడా..

సుభాశ్ సైన్యంలో పని చేసి, రిటైర్ అయ్యాడు. వీరిద్దరూ సైన్యంలోని ఉన్నతాధికారులను కూడా ఈ రొంపిలోకి దించారు. వారి ద్వారా రాజస్థాన్‌లో వందలాది మంది ఏజెంట్లను నియమించుకున్నారు. మొత్తం మీద వీరిద్దరూ రూ.1,500 కోట్ల మేరకు కమీషన్లు చెల్లించారు. దాదాపు 800 ఎకరాల భూమిని కొన్నారు. రాజస్థాన్‌లో విలాసవంతమైన కార్లు, గనులు, హోటళ్లను సొంతం చేసుకున్నారు. గోవాలో 25 రిసార్టులను కొన్నారు. రూ.250 కోట్ల నగదును 27 డొల్ల కంపెనీల్లోకి బదిలీ చేశారు. ఈ మోసం బయటపడేసరికి వీరు కార్యాలయాలను మూసేసి, పరారైపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గురువారం జైపూర్, సికర్, ఝుంఝును, అహ్మదాబాద్‌లలో 25 చోట్ల సోదాలు నిర్వహించారు.

శ్వాస తీరును బట్టి మనిషిని గుర్తించొచ్చు!

వేలిముద్రలు, డీఎన్ఏ మాదిరిగానే శ్వాస కూడా ప్రతి వ్యక్తికీ ప్రత్యేకం

తాజా అధ్యయనంలో గుర్తించిన శాస్త్రవేత్తలు



న్యూఢిల్లీ : వేలి ముద్రలు, డీఎన్ఏ మాదిరిగానే శ్వాస పీల్చుకుని, వదిలిపెట్టే తీరు ప్రతి వ్యక్తికీ ప్రత్యేకంగా ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. మనిషిని గుర్తించేందుకు శ్వాస తీరును కూడా ఉపయోగించుకోవచ్చునని శాస్త్రవేత్తలు గుర్తించారు. సెల్ ప్రెస్ జర్నల్ కరంట్ బయాలజీలో ఈ అధ్యయనం ప్రచురితమైంది. ఈ నివేదిక ప్రకారం, శ్వాస తీసుకుని, విడిచిపెట్టే తీరును బట్టి 96.8 శాతం కచ్చితత్వంతో వ్యక్తులను గుర్తించవచ్చు. ఈ విధానాన్ని 'శ్వాస వేలి ముద్రలు'గా అభివర్ణిస్తున్నారు. వ్యక్తిని గుర్తించే కొత్త పద్ధతిగా మాత్రమే కాకుండా, వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. ఈ విధానాన్ని పరీక్షించడం కోసం ఇజ్రాయెల్‌లోని వీజ్మన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ శాస్త్రవేత్తలు తేలికపాటి పరికరాన్ని అభివృద్ధి చేశారు. మృదువైన గొట్టాలను ముక్కుపుటాల కింద పెట్టి, 24 గంటలపాటు ముక్కు ద్వారా జరిగే ఉచ్ఛ్వాస, నిశ్వాసాలను గమనించారు. సాధారణంగా శ్వాస పరీక్షలు 1 నిమిషం నుంచి 20 నిమిషాల వరకు జరుగుతాయి. ఇవి ప్రధానంగా ఊపిరితిత్తుల పనితీరును, వ్యాధిని గుర్తించేందుకు ఉపయోగపడతాయి. అత్యంత సూక్ష్మమైన శ్వాస తీరును గమనించడానికి ఈ పరీక్షలు సరిపోవు.

రెండేండ్లపాటు పరీక్షలు

100 మంది ఆరోగ్యంగా ఉన్న యువత ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. శాస్త్రవేత్త నోఆమ్ సోబెల్ నేతృత్వంలోని పరిశోధకులు వీరి ముక్కుపుటాల వద్ద ఈ పరికరాలను అమర్చారు. రోజువారీ సాధారణ జీవనం సాగించాలని వారికి చెప్పారు. ఈ విధంగా సేకరించిన సమాచారాన్ని ఉపయోగించి, శ్వాస తీరు ఆధారంగా వ్యక్తులను నూటికి నూరు శాతం కచ్చితత్వంతో గుర్తించారు. రెండేళ్లపాటు అనేకసార్లు మళ్లీ మళ్లీ పరీక్షలు చేసినపుడు కూడా ఈ అత్యధిక స్థాయి కచ్చితత్వం కొనసాగింది. కొన్ని వాయిస్ రికగ్నిషన్ టెక్నాలజీల కచ్చితత్వాన్ని ప్రశ్నార్థకం చేసింది.

దవాఖానలో చేరిన సోనియా గాంధీ

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఉదర సంబంధిత సమస్యలతో ఆదివారం ఆమె ఢిల్లీలోని సర్ గంగారం దవాఖానలో చేరారు. ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నదని, గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యుల పర్యవేక్షణలో ఆమె ఉన్నారని దవాఖాన వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 9న ఆమె ఇదే దవాఖానలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

యూపీలో మునిగిన పడవ.. ఒకరు మృతి

గోరఖ్‌పూర్, జూన్ 15: ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్‌లో రాప్తీ నదిలో ఓ పడవ బోల్తా పడటంతో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. పడవలోని మిగతా 13 మంది ఈదుకుంటూ సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారని పోలీసులు చెప్పారు. గోరఖ్‌పూర్‌లోని నెట్వార్‌పట్టీ గ్రామం నుంచి ధనయ గ్రామానికి 14 మందితో బయల్దేరిన పడవ ఆదివారం మధ్యాహ్నం ప్రమాదానికి గురైందని పోలీసులు తెలిపారు.



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
తారాకరామ 70 ఎంఎం ఎ/సి-కాచిగూడ | ఏషియన్ సూపర్ 70 ఎంఎం ఎ/సి- బాలాపూర్
మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి | కోణార్క్ 70 ఎంఎం ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్
ఏషియన్ జ్యోతి 70 ఎంఎం ఎ/సి-ఆర్.సి.పురం | అలంకార్ 70 ఎంఎం ఎ/సి-లంగర్‌హౌస్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి-కూకట్‌పల్లి | ముకుంద్ 70 ఎంఎం ఎ/సి-మేడ్చల్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | టిఎన్ఆర్ - కొంపల్లి | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మలక్‌పేట్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వై.జంక్షన్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR సిఎఆర్ - ఎర్రమంజిల్ | ఎఎంఆర్ - మౌలాలి | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సిఎఆర్ - మూసారంబాగ్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ప్రెస్టేజ్ ప్లెమ్ - గచ్చిబౌలి | ఎఎంబి - గచ్చిబౌలి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | షా కాంప్లెక్స్ - చింతల్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | టివోలి - సికింద్రాబాద్
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
లులు మాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | సినీమార్ట్ - ఆర్.సి.పురం
CCPL - మల్కాజ్‌గిరి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | జెపి ఎ/సి - చందానగర్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | సైమాల్ - సనత్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
సుధ - శాలిబండ
వెంకటరమణ పద్మావతి-కాచిగూడ | తాళ్ళూరి కాంప్లెక్స్ 70 ఎ/సి- ఇసిఐఎల్
సాయిరంగ 70 ఎంఎం ఎ/సి-మియాపూర్ | సెవ్వేషన్ కాంప్లెక్స్ 70 ఎ/సి- ఖైరతాబాద్
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఎ/సి-మాదాపూర్ | శ్రీసాయిరాం 70 ఎ/సి- మల్కాజ్‌గిరి
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర 70 ఎంఎం ఎ/సి- కర్మన్‌ఘట్ | శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి- మూసాపేట్
భుజంగ 70 ఎంఎం ఎ/సి-జీడిమెట్ల | గోకుల్ 70 ఎంఎం ఎ/సి- ఎర్రగడ్డ
సుష్మ 70 ఎంఎం ఎ/సి-వనస్థలిపురం | మహాలక్ష్మి కాంప్లెక్స్-కొత్తపేట
విజేత 70 ఎంఎం ఎ/సి-బోరబండ | శ్రీరమణ 70 ఎంఎం ఎ/సి- అంబర్‌పేట్
ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి-సికింద్రాబాద్ | విఎల్ఎస్ శ్రీదేవి 70ఎంఎం-చిలకలగూడ
ఏషియన్ స్వప్న 70 ఎ/సి-కాటేదాన్ | శ్రీలక్ష్మి కళామందిర్-అల్వాల్
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి-ఉప్పల్ | గణేష్ 70ఎంఎం-శంషాబాద్
వైజయంతి 70 ఎంఎం ఎ/సి-నాచారం | SVC ఈశ్వర్ 70 ఎంఎం ఎ/సి-అత్తాపూర్ | SVC సంగీత 70 ఎంఎం ఎ/సి-ఆర్.సి.పురం
SVC శివశక్తి 70 ఎంఎం ఎ/సి-కాప్రా | SVC యాదగిరి 70 ఎంఎం ఎ/సి-సంతోష్‌నగర్
మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS LLP RELEASE

ASIAN Paradise CINEMAS
PRIDE OF KARIMNAGAR
BOOKINGS OPEN NOW
KUBERAA SEKHAR KAMMULA'S కుబేర
RELEASING ON 20TH JUNE
SHOW TIMINGS: 11:15 AM, 2:45 PM, 6:15 PM, 9:45 PM.
TICKET PRICES : FIRST CLASS : ₹110, GOLD : ₹200, SOFA : ₹250
BUY A MORNING SHOW TICKET & GET ONE 38GMS POPCORN FREE
*OFFER VALID ON 20TH JUNE ONLY
BOOK YOUR TICKETS ONLY ON book my show

నేడే చూడండి
A CLASSIC LOVE STORY
REBORN IN THEATERS
త్రిప్రేమ 4K
RE-RELEASING ON JUNE 14
సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00, 2.00, 6.00, 9.00 PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.45,11.30,2.45, 6.30,9.45PM
అర్జున్ 70 - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30, 9.30
సాయిరంగ-మియాపూర్ 11.00,2.00,6.00, 9.00
కోణార్క్ 70- దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30, 6.00,9.15PM
ఏషియన్ సూపర్ - బాలాపూర్ 11.00 AM, 6.00 PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.30, 1.35, 4.35, 7,35, 10.35
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,1.30, 4.20,7.10,10.00
PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15 AM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.30,7.40,10.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.45, 1.50, 4.20 PM
MOVIETIME ప్లాటినమ్-గచ్చిబౌలి-11.00AM
సెవ్వేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 11.30 AM, 2.30 PM
శ్రీసాయిరాం-మల్కాజ్‌గిరి 2.30,6.30
శ్రీరాములు - మూసాపేట్ 11.30 AM, 9.30 PM
SVC శివశక్తి 70- కాప్రా 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.15,2.30,6.15,9.30
SVC యాదగిరి-సంతోష్‌నగర్ 11.30 AM, 2.30 PM
బిఆర్ హైటెక్-మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00PM
సుష్మ 70-వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
విజేత 70-బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘట్ 11.00,2.15,6.30,9.30
MOVIETIME సైమాల్ - సనత్‌నగర్ 12.30 PM
ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.35,4.40,7.40,10.35
GPR జిపిఆర్-కూకట్‌పల్లి 10.00 AM, 4.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.20,1.15,4.15,7.25,10.25
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.30,2.40,6.30,9.40
ఏషియన్ జ్యోతి -ఆర్.సి.పురం 11.00,2.00,6.00, 9.00
ఏషియన్ స్వప్న -కాటేదాన్ 11.15,2.15,6.00, 9.00
గణేష్ 70ఎంఎం-శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70-అంబర్‌పేట్ 11.00,2.00,6.00, 9.00
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ 8.00AM
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70ఎంఎం- కాటెదాన్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70ఎంఎం- మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
గణేష్ 70ఎంఎం- శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.15,9.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.00,6.00,9.00
జెపి ఎ/సి - చందానగర్ 10.25,1.20,4.15,7.20,10.20
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,4.35,7.30,10.35
ఎంక్యూబ్-అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.35
అలంకార్ 70- లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
విఎల్ఎస్ శ్రీదేవి -చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
గోకుల్ఎ/సి - ఎర్రగడ్డ 11.30 AM, 9.30 PM
శ్రీలక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విమల్ -70-బాలానగర్-8.00AM
వెంకట రమణ- కాచిగూడ-2.30PM

MADRAS TALKIES
BLOCK BUSTER 2వ వారం
KAMAL HAASAN PRESENTS థగ్ లైఫ్
A MANI RATNAM FILM
సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00, 2.15, 6.00, 9.15
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.15, 2.40, 6.20, PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 12.55, 7.05 PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 6.55, 10.15 PM
ఎఎంఆర్ - మౌలాలి 4.00 PM
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 5.15 PM
టిఎన్ఆర్ - కొంపల్లి 4.25 PM
నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 1.45 PM

లాలూ పాదాల వద్ద అంబేద్కర్ ఫొటో!

బీజేపీ సహా దళిత నేతల ఆగ్రహం

నోటీసు ఇచ్చిన ఎస్సీ కమిషన్

పాట్నా : బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ వివాదంలో చిక్కుకున్నారు. ఆయన పాదాల వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటో ఉన్నట్లు కనిపిస్తున్న వీడియోను బీజేపీ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. ఆయన 78వ జన్మదినోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ సంఘటన జరిగినట్లు తెలిపింది. రాష్ట్ర షెడ్యూల్డు కులాల కమిషన్ ఆదివారం ఆయనకు నోటీసు ఇచ్చింది. 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, దళితుల మనోభావాలను లాలూ కించపరుస్తున్నారని బీజేపీ ఆరోపించింది. ఆర్జేడీది రాజ్యాంగేతర భావజాలమని మండిపడింది. బీహార్ మాజీ సీఎం, కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీ స్పందిస్తూ, ఒకరి పాదాల చెంత అంబేద్కర్ ఫొటోను పెట్టడమంటే ఆయనను మాత్రమే కాకుండా యావత్తు దళిత జాతిని అవమానించినట్లేనని మండిపడ్డారు. జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు.

బైక్ పార్కింగ్‌కు రోజుకు రూ.2,400

- ప్రయాణికుల తీవ్ర ఆగ్రహం
- వారణాసి రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ కాంట్రాక్ట్ రద్దు

లక్నో, జూన్ 15: వారణాసి రైల్వే స్టేషన్ పార్కింగ్ స్టాండ్లలో అధిక చార్జీలతో ప్రయాణికులను పార్కింగ్ కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారు. 24 గంటల బైక్ పార్కింగ్ కోసం రూ.2,400 డిమాండ్ చేస్తున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంట సమయం పార్కింగ్‌కు మోటార్ సైకిల్‌కు రూ.100, సైకిల్‌కు రూ.50 వసూలు చేస్తున్నట్టు 'అమర్ ఉజాలా' వార్తా కథనం పేర్కొన్నది. దీనిపై దర్యాప్తు చేపట్టిన రైల్వే అధికారులు వారణాసి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ వద్ద ఉన్న పార్కింగ్ కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తున్నట్టు ఆదివారం వెల్లడించారు.

బాసరలో ఐదుగురు జలసమాధి

గోదావరి నదిలో స్నానం చేస్తుండగా ప్రమాదం • మృతులంతా హైదరాబాద్ వాసులే

రోదిస్తున్న బాధిత కుటుంబాల బంధువులు

బాసర, జూన్ 15 : నిర్మల్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర గోదావరి వద్ద ఆదివారం ఉదయం తీవ్ర విషాదం నెలకొన్నది. బాసర గోదావరి వద్ద స్నానాలు ఆచరిస్తుండగా ఐదుగురు యువకులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని మలక్‌పేట్, కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌కు చెందిన రాజస్థానీలు దాదాపు 18 మంది కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం రైలులో బాసరకు వచ్చారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు గోదావరి వద్ద గల పుష్కరఘాట్‌కు వెళ్లారు. బోటులో గోదావరి మధ్యలో తేలిన ఇసుక మేట దగ్గరికి వెళ్లి అక్కడే స్నానాలు ఆచరిస్తుండగా కుత్బుల్లాపూర్ పరిధిలోని చింతల్‌కు చెందిన రాకేశ్ (20), మదన్ (18), భరత్ (16), మలక్‌పేట్ డివిజన్‌లోని శాలివాహననగర్‌కు చెందిన కిరాణావ్యాపారి ప్రవీణ్ తమ్ముడు రితిక్ (22), అతని సమీప బంధువు వినోద్ (19) ప్రమాదవశాత్తు నీట మునిగారు. అక్కడే ఉన్న కుటుంబ సభ్యులు కేకలు వేయగా.. బోటు నడిపే ఈతగాళ్లు వారిని కాపాడేందుకు ప్రయత్నించారు. బయటకు తీసి హుటాహుటిన అంబులెన్సులో భైంసా ఏరియా దవాఖానకు తరలించారు. వైద్యులు వారికి ముందుగా సీపీఆర్ చేసినా స్పందించక పోవడంతో ఐదుగురు మృతి చెందినట్టు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న భైంసా ఏఎస్పీ అవినాశ్ కుమార్, సీఐ మల్లేశ్ దవాఖానకు చేరుకుని ఘటనకు గల కారణాలను వారి బంధువులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్పీ తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేశారు.

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు..

గోదావరిలో మునిగి చనిపోయిన ఐదుగురు యువకుల్లో రాకేశ్, మదన్, భరత్ సొంత అన్నదమ్ములు. వినోద్ సమీప బంధువు కాగా మలక్‌పేట్‌కు చెందిన రితిక్ వీరి మిత్రుడు. ముగ్గురు అన్నదమ్ములు ఒకేసారి ఇలా ప్రమాదంలో మరణించడంతో తల్లి కన్నీరుమున్నీరైంది.

ప్రమాదానికి కారణమేంటి?

బాసర క్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి వెళ్తారు. గోదావరిలో తక్కువగా ఉండటంతో మధ్యలో ఇసుక మేటలు తేలాయి. సాధారణంగా భక్తులు పుష్కర ఘాట్ వద్దే స్నానాలు ఆచరిస్తారు. నీటి మట్టం తక్కువగా ఉండటంతో కొందరు భక్తులు ఇసుక తేలిన ప్రాంతానికి వెళ్లి స్నానాలు చేస్తుంటారు. ఇసుక తేలిన ప్రాంతం చుట్టుపక్కల కొంత మేర లోతట్టు ప్రాంతం ఉంటుంది. ఈత సరదాతో లోపలికి వెళ్లి స్నానం ఆచరిస్తూ ప్రమాదవశాత్తు మునిగి పోతున్నారు. బోటు యజమానులు వారిని అక్కడికి తీసుకువెళ్లకుండా ఉంటే ఐదుగురి ప్రాణాలు పోయేవి కావని పలువురు భక్తులు అంటున్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టింపు లేదా?

గోదావరి ప్రాంతంలో పుష్కర ఘాట్‌ల వద్ద అధికారుల నిర్లక్ష్యం కొట్టిచ్చినట్టు కన్పిస్తున్నది. ఇక్కడ ఎలాంటి సూచిక బోర్డులు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయకపోవడం, బోటులో వెళ్లే ప్రయాణికులకు లైవ్‌జాకెట్లు ఇవ్వక పోవడం, ఘాట్‌ల వద్ద పలు శాఖల అధికార సిబ్బంది, యంత్రాంగం లేక పోవడం, భక్తులకు అపాయం గురించి హెచ్చరించే విధంగా మైకు సెట్లు లేక పోవడం, గోదావరి పుష్కరఘాట్‌లకు కొద్ది దూరం మేర ఇనుప కంచెలను ఏర్పాటు చేస్తే ఇలాంటి ఘటనలు జరిగి ఉండేవి కావని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చెరువులో మునిగి న్యాయవాది మృతి

మహబూబ్‌నగర్ జిల్లా కావేరమ్మపేటలో ఘటన

తిరుపతయ్య (ఫైల్)

జడ్చర్లటౌన్, జూన్ 15 : ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి ఓ న్యాయవాది మృతి చెందారు. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం కావేరమ్మపేటలో ఆదివారం చోటుచేసుకున్నది. జడ్చర్ల సీఐ కమలాకర్ కథనం ప్రకారం.. కావేరమ్మపేటకు చెందిన న్యాయవాది గుండు తిరుపతయ్య (55) ఆదివారం ఉదయం చేపలు పట్టేందుకు పట్టణ శివారులోని నల్లచెరువుకు వెళ్లారు. చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడి మునిగాడు. అతని తలకు బలమైన గాయాలు తగలడంతో అక్కడి కక్కడే మృతిచెందాడు. కొద్దిసేపటి తర్వాత స్థానికులు, కుటుంబ సభ్యులు గుర్తించి చెరువు నీటిలో నుంచి మృతదేహాన్ని బయటకు తీసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. జడ్చర్ల పోలీసులు వచ్చి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతుడి భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

నా కొడుకు ఆత్మహత్యకు అధికారులే కారణం !

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- రాజన్న ఆలయ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఓంకార్ తల్లి లక్ష్మి
- న్యాయం చేయాలని ఈవో ఆఫీస్ ఎదుట ధర్నా

వేములవాడ రాజన్న ఆలయ కార్యాల